06ATP30_06ATP30.qxd 30-11-2025 PM 11:41 Page 1



## ఘనంగా 5వ వార్షికోత్సవ మరియు సెమీ క్రిస్మస్ వేడుకలు

- పాస్టర్లకు నూతన వస్త్రాల పంపిణీ



వేడుకలకు పాల్గొన్న దైవజనులు సంఘం సభ్యులు



నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న దైవజనులు

**గుమ్మగట్ట నవంబర్ 30 ప్రభాతవార్త**

షాలేము ప్రార్థన మందిరం 5వ వార్షికోత్సవ మరియు సెమీ క్రిస్మస్ వేడుకలు ఆదివారం మండల పరిధిలోని ఎస్ కొత్తపల్లి గ్రామం నందు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య ప్రసంగికులుగా రెవరెండ్ డాక్టర్ ఏసుదాసు విజయవాడ అదేవిధంగా యూనిటెడ్ ఇన్ క్రైస్ట్ విశాఖపట్నం ఎం ప్రసాద్ కుమార్, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బిటిపి చిన్నకృష్ణ వార్షికోత్సవానికి మరియు సెమీ క్రిస్మస్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేరి రావడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య ప్రసంగికులైన రెవరెండ్ డాక్టర్ ఏసుదాసు మాట్లాడుతూ కొత్తపల్లి నందు షాలేము ప్రార్థన మందిరము ప్రభువు దర్శన మేరకు ఐదవ సంవత్సరం వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవడానికి ప్రభువైన ఏసుక్రీస్తు కృప చూపాడన్నారు. కార్యక్రమానికి చేరువచ్చిన దాదాపు 30 మంది పాస్టర్లకు మరియు సతీమణులకు నూతన వస్త్రాలను బహుకరించడం జరిగింది. ఐదవ వార్షికోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరిగించారు ముఖ్య ప్రసంగికులు అయినా ఏసుదాసు, మరియు ప్రసాద్ కుమార్‌ను సాలేము ప్రార్థన మందిరం సంఘ నాయకులు పి జాన్ పాల్ స్థానిక సంఘ కాపరి పి జాన్సన్ చేరి వచ్చిన దైవజనులు అందరూ కలిసి ముఖ్య ప్రసంగికులను సాలువా కప్పి ఘనంగా సన్మానించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బీటిపి చిన్న కృష్ణ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు దేవుని కాపుదల తోడు భద్రత సాలేము మినిస్ట్రీపై ఉన్నదని, రాష్ట్ర ప్రజలందరికీ కూడా అడ్వాన్స్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో గోనభావి పిలిప్పీ సువార్తమ్మ కుటుంబ సభ్యులు గోనభావి మమ్రే ప్రార్థన మందిరం సంఘ పెద్ద తిమోతి తిప్పేస్వామి, ముఖ్య ప్రసంగీకులు రెవరెండ్ డాక్టర్ ఏసుదాసు విజయవాడ,యూనిటెడ్ ఇన్ క్రైస్ట్ ఎం ప్రసాద్ కుమార్ విశాఖపట్నం, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బి టి పి చిన్నకృష్ణ, రాయదుర్గం నియోజకవర్గం పాస్టర్ల అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ సురేష్,సీనియర్ జర్నలిస్టు ప్రభుదాసు, పాస్టర్లు యాకోబు, మోషే, జేమ్స్,చందు, ఇస్సాకు, రాజు, మత్తయి, వెంకటేష్, మల్లికార్జున,ఐటిడిపి మండల అధ్యక్షులు రవి కుమార్,సంఘం సభ్యులు శివమ్మ,కృపమ్మ,డేవిడ్, నిర్మలమ్మ పాల్గొన్నారు

## శవ రాజకీయాలు చేస్తే వైసీపీ కార్యాలయం ముందు ఆత్మహత్య చేసుకుంటాం

శ్రావణి కుటుంబ సభ్యులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రమేష్, శ్రావణి కుటుంబ సభ్యులు

**కళ్యాణదుర్గం నవంబర్ 30 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం పట్టణంలో వైసీపీ ఇంచార్జ్ రంగయ్య శవ రాజకీయాలు చేస్తున్నారని,మా అమ్మాయి శ్రావణి చావును తన రాజకీయ ప్రయోజనాలకు వాడుతున్నారని, వైసీపీ కార్యాలయం ముందుకు ఆత్మహత్య చేసుకుంటామని శ్రావణి తల్లిదండ్రులు నాగరాజు, రామాంజనమ్మ వాపోయారు. ఆదివారం వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వై పి రమేష్ నివాసు గృహంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణి తండ్రి నాగరాజు మాట్లాడుతూ మా కుమార్తె చనిపోయిన రోజున వైసీపీ నాయకులు చాలా మంది మమ్మల్ని ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నించారని, మహిళా నాయకులు, మహిళా సంఘాల వారిని పంపి టీడీపీ వారి మీద కేసులు పెట్టేందుకు మృతదేహన్ని రోడ్డుపైన ఉంచి ధర్నా చేద్దామంటూ చెప్పినా పట్టించుకోలేదున్నారు. మమ్మల్ని ఇబ్బంది పెడితే వైసీపీ కార్యాలయం ముందు ఆత్మహత్య చేసుకుంటామని శ్రావణి తల్లిదండ్రులు వాపోయారు. అనంతరం వైపీ రమేష్ మాట్లాడుతూ రంగయ్య కళ్యాణదుర్గంలో ఎన్నడూ లేని కొత్త వరవడికి శ్రీకారం చుట్టారని, కుటుంబ విలువల్ని తుంగలో తొక్కి కేవలం శవ, కుల రాజకీయాలు చేస్తున్నారని ఇలాంటివి మానుకోకపోతే మీకు తగిన గుణపాఠం వాల్మీకులే చెబుతారన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక రాజకీయ అభివృద్ధితో శవ రాజకీయాలు చేస్తున్నారని వైపి రమేష్ ఆరోపించారు. సాక్షాధారాలతో తాము ఈ తప్పు చేయలేదని నిరూపించే ప్రయత్నం చేశారు. వాల్మీక సామాజిక వర్గాన్ని తప్పుదోవ పట్టించే రీతులో తలారి రంగయ్య వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో శ్రావణి కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేద్దాం

**కుందుర్పి, నవంబర్ 30, ప్రభాతవార్త**

సిపిఐ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేద్దామని నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ పేర్కొన్నారు. కుందుర్పి మండలం బెస్తరపల్లి గ్రామంలో సిపిఐ కార్యాలయం నందు స్థానిక నాయకులతో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సిపిఐ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబర్ 11 న నిర్వహించే వేడుకలకు పెద్ద ఎత్తున తరలిరావాలని నాయకులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎం ఓబుళపతి, తూముకుంట విరుపాక్షప్ప, దేవేంద్ర, మండల సహాయ కార్యదర్శి రామదాసు శెట్టూరు మండల కార్యదర్శి తిమ్మరాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం పాలుక అధ్యక్షులు బిసలప్ప, నాగరాజు లెనిన్ బాబు జయన్న రామరాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ ←

## టి.వీరాపురంలో భారీ కార్డెన్ అండ్ సెర్చ్

- రాయదుర్గం పోలీసుల మెగా ఆపరేషన్



గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు



రికార్డ్ లేని వాహనాలను సీజ్ చేసిన పోలీసులు

**రాయదుర్గం రూరల్ నవంబర్ 30 ప్రభాతవార్త**

శాంతి భద్రతలను బలోపేతం చేయడం, గ్రామాల్లో జరుగుతున్న చిన్నపాటి నేరాలను అరికట్టడం, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెంచడం లక్ష్యంగా అనంతపురం జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు రాయదుర్గం అర్బన్ సిఐ జయ నాయక్ మరియు రాయదుర్గం రూరల్ సిఐ వెంకటరమణ మరియు ఐదు మండలాల ఎస్ఐలు పోలీస్ సిబ్బందితో ఆదివారం మండల పరిధిలోని టి వీరాపురం గ్రామంలో భారీ స్థాయిలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. వందలాది ప్రజలు నివసించే టి వీరాపురం గ్రామాన్ని పోలీసులు పూర్తిగా ముట్టడి చేసి సుమారు మూడు గంటల పాటు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. గ్రామంలో అన్ని ప్రవేశ ద్వారాల వద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి వాహనాలను అడ్డుకొని తనిఖీలు నిర్వహించారు. ఈ సోదాల్లో సరైన రికార్డ్స్ లేని దాదాపు 25 టూ వీలర్ వాహనాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అనుమానిత వ్యక్తుల వివరాలు పాత నేర చరిత్ర ఉన్న వారి ఇళ్లను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ ఆపరేషన్ లో భాగంగా ఇద్దరు మట్కా బీటర్లను అరెస్టు చేసి వారి నుండి మట్కా చీటీలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి జయ నాయక్ వెంకటరమణ మాట్లాడుతూ గ్రామాల్లో చట్ట విరుద్ధమైన కార్యకలాపాలను ఎవరు ప్రోత్సహించవద్దని అలాంటి వారిపై తక్షణమే మా దృష్టికి తీసుకురావాలని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అలాగే అనుమానితుల కదలికలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. మీ గ్రామంలో ప్రజల్లో భద్రతాభావం కల్పించడం మా ముఖ్య ఉద్దేశమని ఇలాంటి ఆపరేషన్లు ముమ్ముందు కొనసాగిస్తామని ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని పోలీసులు తెలిపారు. అంతకుముందు పెద్ద సంఖ్యలో టీవీరాపురం గ్రామానికి పోలీసులు చేరుకోవడం చూసి గ్రామస్తులు ఆశ్చర్యపోయారు. తర్వాత పోలీసులకు సహకరించి పోలీసులు ఇలా మా గ్రామానికి రావడం మా మంచి కోసమే అని ఇటువంటి తనిఖీలు తరచూ చేస్తే మా గ్రామంలో యువత తప్పుదోవ పట్టే అవకాశాలు తగ్గుతాయని, అలాగే శాంతి భద్రతలు మరింత మెరుగుపడతాయని గ్రామ పెద్దలు పోలీసులను ఉద్దేశించి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల ఎస్సైలు పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థం వేడుకలకు హాజరైన బండి



నిశ్చితార్థం కార్యక్రమంలో వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి

**డి.హిరెహాళ్ నవంబరు 30 ప్రభాతవార్త**

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప నిశ్చితార్థం వేడుకల్లో పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఆదివారం రాయదుర్గం మండలం 74 ఉడేగోళం సమీపంలోని శ్రీ మద్దానేశ్వరస్వామి కళ్యాణ మండపంలో జరిగిన నిశ్చితార్థ కార్యక్రమం కు ఆయన వాల్మీకి సంక్షేమ సేవా సమితి మీడియా సలహాదారులు మీడియా సలహాదారులు తలారి మల్లయ్య మిత్రులతో కలిసి పాల్గొన్నారు. 74 ఉడేగోళం గ్రామానికి చెందిన వ్యాపారి ప్రకాష్ దంపతుల ఆహ్వానం మేరకు నిశ్చితార్థం వేడుకలకు హాజరై కాబోయే వధూవరులు మంగళ, యశ్వంత్ లను దీవించి ఆశీస్సులు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మిత్రులు పైగిరి హమాలీ యూనియన్ అధ్యక్షులు కురుబ గురుమాల్ శ్రీనివాసులు, విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్, గోల్డ్ స్మిత్ వ్యాపారి విజ్జి పాల్గొన్నారు.

## నేటి నుండి 41 రోజులపాటు నిత్య అన్నదానం

అన్నదాన సమితి కార్యదర్శి రాపాప్రకాష్




రాపాప్రకాష్

**కనేకల్లు నవంబర్ 30 ప్రభాతవార్త**

కనేకల్ మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు నేడు డిసెంబరు ఒకటవ తేదీ నుండి 41 రోజులపాటు దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ అన్నదాన సమితి ప్రధాన కార్యదర్శి రాపా ప్రకాష్ అధ్యక్షులు కర్ణాటము సుబ్రహ్మణ్యం తెలిపారు . ప్రతిరోజు మధ్యాహ్నం 12:30 గంటలకు నిత్య అన్నదానం కొనసాగుతుంది అన్నారు కనేకల్ మండల వ్యాప్తంగా ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి మాలవేసిన భక్తులు మరియు ఏ మాలవేసిన భక్తులైన ఈ అన్న దానికి కార్యక్రమంలో పాల్గొనవచ్చునని తెలిపారు. అలాగే జిల్లావ్యాప్తంగా వివిధ పనుల మీద కనేకల్ కి వచ్చిన ఏ మాల ధరించిన స్వాములైన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదానంలో పాల్గొనవచ్చునని తెలిపారు. ఈ 41 రోజులపాటు అన్నదానము భక్తులు ఇచ్చిన విరాళాలతోనే నడుపుతున్నట్లు వారు తెలిపారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మెట్టు



కొత్త జంటను ఆశీర్వదిస్తున్న మెట్టు

**కనేకల్లు నవంబర్ 30 ప్రభాతవార్త**

కణేకల్ మండల పరిధిలో ఉడేగోళం గ్రామం వాస్తవ్యులు ఆంజనేయ కుమారుడు వన్నూరుస్వామి లీలావతిల వివాహ కార్యక్రమానికి రాయదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పాల్గొన్నారు. ఈ వివాహ వేడుకల్లో మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్ రెడ్డి వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు మారంపల్లి మారెన్న వైసీపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఉషారాణి మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి కేశవరెడ్డి కన్వీనర్ పార్టీ బ్రహ్మానందరెడ్డి వేమన్న పాల్గొన్నారు

## కెంకెరలో హనుమజ్జయంతి వేడుకలు

**అమరాపురం నవంబర్ 30 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కేంకేర గ్రామంలో ఈనెల 2వతేదీ మంగళవారం 13వ హనుమ జయంతివార్షికోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు యువ నాయకుడు భరత్ కుమార్ రెడ్డి తెలిపారు. స్వామివారి ఉత్సవమూర్తిని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో జై భజరంగి గెలేయర బలగ మరియు కేంకెర గ్రామస్తులు, కేకేఆర్ లయన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

## మొక్కజొన్న, కంది, అరటి, పత్తి పంటలకు రైతులకు ప్రభుత్వం మద్దతుధర కల్పించాలి

- మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి



పత్రికా విలేకర్లతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

**బెలుగుప్ప, నవంబర్ 30 ప్రభాతవార్త**

మొక్కజొన్న, కంది, అరటి, పత్తి పంటలకు రైతులకు ప్రభుత్వం మద్దతుధర కల్పించి రైతులను ఆదుకునాలని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బెలుగుప్ప మండల పరిధిలో ఎలగలవంక గ్రామంలో ఆదివారం సర్పంచు మారుతి, ఎంపిటిసి సురేష్ చౌదరి, మండల కన్వీనర్ మచ్చన్నలతో కలిసి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి 18 నెలలు కావస్తున్నా రైతులను నష్టాల్లోకి నెట్టుఒంది. ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడి 40వేలు సూపర్‌సిక్స్ పథకంలో ఇవ్వాల్సి ఉండగా కేవలం 10వేలు మాత్రమే మంజూరు చేశారని, రైతులకు మొక్కజొన్న జిల్లాలో 55 లక్షల హెక్టార్లలో పంట వస్తే కనీసం ప్రభుత్వం మద్దతు ధర 2400 ఉంటే ధలారులు 1500 నుంచి 1700 వరకు కొంటున్నారే తప్పా ప్రభుత్వం కొనుగోలును ఏర్పాటు చేయకుండా, చేస్తామని మొక్కుబడిగా చెబుతూ దాటేస్తోందన్నారు. అరటి పంట వైఎస్ఆర్ ప్రభుత్వం ఒక టన్నుకు 24 వేలకు అమ్ముడు పోయిందని, ఇప్పుడు కనీసం 5వేలకు కూడా కొనుగోలు చేయడం లేదన్నారు. రైతులు పండించిన పంటను తోటల్లోనే విడిచిపెట్టేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అమరావతి జయం చేయడం తప్పా రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రైతుల వేల ఎకరాల్లో పండించిన పంటలు దళారులపాలవుతోందని, రైతులకు కన్నీరు మిగులుతోందన్నారు. పత్తి, కంది పంటలు కూడా గిట్టుబాటు ధర లేక కూటమి ప్రభుత్వం కొనుగోలు చేస్తామని కాలయాపన చేస్తోంది తప్పా కల్లిబొల్లి కబుర్లు చెప్పి కాలయాపనన చేస్తోందని తెలలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డి, శివలింగప్ప, ప్రసాద్, పాతన్న, శ్రీనివాసులు, సంతోష్‌రెడ్డి, వెంకటేషులు, వెంకట్‌రెడ్డి, రామ్మూర్తి, లింగప్ప, గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు అభివృద్ధికి ఆయన సేవలు ఎనలేనివి




బ్యాంక్ సిఈఓను సన్మానిస్తున్న దృశ్యం

**గుత్తి, నవంబర్ 30 ప్రభాతవార్త**

గుత్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ అభివృద్ధికి బ్యాంకు సిఈఓగా మహేశ్వరప్రసాద్ చేసిన కృషి, సేవలు ఎనలేనివని మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌గుప్తా, బ్యాంకు చైర్మన్ అబ్దుల్ జిలాన్ తదితరులు పేర్కొన్నారు. సిఈఓ మహేశ్వరప్రసాద్ పదవీవిరమణ పొందిన నేపథ్యంలో ఆదివారం స్థానిక వసుధ ఫంక్షన్ హాల్‌లో ఆయనకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. అనంతరం ఆయనను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ రామమోహన్, డైరెక్టర్లు నాగరాజు, మధుసూదన్, జక్కా వీరన్న, కిట్ట, రాంప్రసాద్, మహేష్, మాజీ సర్పంచు హుస్సేన్‌పీరా, సిపిఐ నాయకుడు మాబు, పెద్ద సంఖ్యలో బ్యాంకు ఖాతాదారులు, బ్యాంకు సిబ్బంది, పాల్గొన్నారు.

## అఖిల భారత మహాసభలను విజయవంతం చేయండి



గోడపత్రికలు విడుదల చేస్తున్న సిఐటియు నాయకులు

**గుంతకల్లు, నవంబర్ 30 ప్రభాతవార్త**

జనవరి 1,2,3,4న విశాఖపట్టణంలో జరగనున్న 18వ అఖిలభారత మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మహాసభలకు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ కోడ్‌ల రద్దుతో పాటు, పలు ప్రధాన డిమాండ్లతో మహాసభలను తలపెట్టినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తు ఉద్యమ సమీక్ష, రాబోయే మూడేళ్లపాటు దేశంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలకు తీర్మానాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నరసయ్య, జగదీష్, ఎస్‌కెఎం బాష, అంగన్‌వాడి యూనియన్ నాయకురాలు రేష్మ, ఆశ వర్కర్ల యూనియన్ ప్రమీల, భాగ్య పాల్గొన్నారు.

## గుంతకల్లు మున్సిపల్ కార్యాలయంపై ఏసీబీ నిఘా..!

**గుంతకల్లు, నవంబర్ 30 ప్రభాతవార్త**



గుంతకల్లు మున్సిపల్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు నిఘా ఉంచినట్లు విశ్వసనీయ సమాచారం. కార్యాలయంలో ప్రధాన శాఖల్లోని కొందరు అధికారులు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని ఓ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఏసీబీ అధికారులకు ఫిర్యాదులు చేసినట్లు తెలుస్తోంది. దీంతో సమయం కోసం అధికారులు వేచి చూస్తున్నట్లు వినికిడి. ఇదిలా ఉండగా హిందూపురం మున్సిపాలిటీలోని రెవెన్యూ శాఖ అధికారిపై కూడా ఫిర్యాదుల కారణంగానే ఏసీబీ అధికారులు వల పన్ని పట్టుకున్నట్లు సమాచారం.

## ఘనంగా గురజాడ అప్పారావు జయంతి వేడుకలు

**గుత్తి, నవంబర్ 30 ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో ఆదివారం రాష్ట్ర పెన్షనర్ల కార్యాలయంలో సంఘసంస్కర్త, రచయిత గురజాడ అప్పారావు 110 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ అభ్యుదయ కవితా పితామహుడిగా తన రచనలతో ప్రజలను చైతన్యవంతులను చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కుళ్లాయిబాబు, కార్యదర్శి రామ్మోహన్, నాయకులు నారాయణరెడ్డి, చెన్నారెడ్డి, నారాయణశెట్టి, శామ్యూల్, అసన్‌అహ్మద్, రామదాసు, తదితరులు పాల్గొన్నారు.

## దిత్వా తుఫాన్ నేపథ్యంలో పంటల సాగులో జాగ్రత్తలు అవసరం..!

-వ్యవసాయశాఖ ఉరవకొండ డివిజన్‌లో 52,981 హెక్టార్లలో పంటల సాగు

-విలేఖరులతో వ్యవసాయశాఖ ఉరవకొండ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ

**ఉరవకొండ, నవంబరు 30 ప్రభాతవార్త**



ఎస్.సత్యనారాయణ

దిత్వా తుఫాన్ నేపథ్యంలో రైతులు పంటల సాగులో తప్పక జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయశాఖ ఉరవకొండ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ సూచించారు. ఆదివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. వ్యవసాయశాఖ ఉరవకొండ డివిజన్‌లో రబీ పంట కాలంలో 52,981 హెక్టార్లలో పంటలు సాగులో ఉన్నాయన్నారు. అందులో పప్పుశెనగ సాధారణ సాగు విస్తీర్ణం 25,328 హెక్టార్లుకాగా 11,392 హెక్టార్లలో పంట సాగైందన్నారు. కుసుమ సాధారణ సాగు విస్తీర్ణం 117 హెక్టార్లుకాగా 455 హెక్టార్లలో సాగైందన్నారు. వేరుశెనగ సాధారణ సాగు విస్తీర్ణం 1,915 హెక్టార్లుకాగా 259 హెక్టార్లలో, కంది సాధారణ సాగు విస్తీర్ణం 19,702 హెక్టార్లుకాగా 40,875 హెక్టార్లలో సాగైందన్నారు. దిత్వా తుఫాన్ ప్రభావంతో కురిసే వర్షాల నుండి పంటలను కాపాడుకోవాలన్నారు. కంది పంట పూత, పిందె దశలో ఉందని పొలం ముంపునకు గురైతే మురుగునీరు వీలయినంత త్వరగా తొలగించుకోవాలన్నారు. పప్పుశెనగ పంట మోతకెత్తే, శాఖీయ దశల్లో ఉందని ప్రస్తుత పరిస్థితుల్లో మోదలు కుళ్ళు, తడి వేరుకుళ్ళు తెగుళ్ళు ఆశించే అవకాశం ఎక్కువ ఉంటుంది కాబట్టి తెగులు సోకిన మొక్కల వేరుభాగం తడిచేలా లీటరు నీటికి 3 గ్రాములు మాంకోజెబ్లేదా కార్బెండజిం 12శాతం, మాంకోజెబ్ 63శాతం 2.5 గ్రాములు చొప్పున లీటరు నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలన్నారు. ఎండు తెగులు ప్రభావం పొలంలో గమనించినట్లైతే ముందస్తుగా కార్బెండజిం 1గ్రా/లీ చొప్పున కలుపుకొని వేరు భాగం తడిచేలాగా పిచికారి చేసుకున్నట్లైతే తెగులు వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు. నీరు నిలిచిన పొలాల్లో మొక్కల ఆకుల రంగు పసుపు రంగులోకి మారినట్లైతే 10 గ్రాములు యూరియా లేదా 10 గ్రాములు 19-19-19 చొప్పున లీటరు నీటికి కలుపుకొని పైపాటుగా పిచికారి చేసుకోవాలన్నారు. దీంతోపాటుగా కార్బెండజిం 12 శాతం, మాంకోజెబ్ 63శాతం 2.5 గ్రాములు చొప్పున లీటరు నీటికి కలుపుకొని పిచికారి చేసుకున్నట్లైతే తెగుళ్ళ వా ్యప్తిని కూడా అరికట్టవచ్చని ఏడీఏ ఎస్.సత్యనారాయణ వివరించారు.

## విద్యావేత్త డి.ఎర్రిస్వామి భౌతికకాయాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే

-నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించిన నేతలు



విద్యావేత్త డి.ఎర్రిస్వామి భౌతికకాయంవద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, నవంబరు 30 ప్రభాతవార్త**

అనారోగ్యంతో మరణించిన విద్యావేత్త, విఠల్ రుక్మిణీ విజయ వృద్ధ అనాథాశ్రమం వ్యవస్థాపకులు డి. ఎర్రిస్వామి భౌతిక కాయాన్ని ఆదివారం ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సందర్శించారు. పాతపేటలోని ఆయన స్వగృహంలో డి.ఎర్రిస్వామి భౌతికకాయానికి పూలమాలువేసి నివాళులర్పించిన నేతలు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమకాలిన అంశాలు, రాజకీయాలపట్ల అపారమైన అనుభవం, ముక్కుసూటి వ్యక్తిత్వం కల్గిన మంచి వ్యక్తిని కోల్పోయామని ఆయన ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని ప్రార్థిస్తున్నామన్నారు. వృద్ధ అనాథలకు సేవ చేయాలని ఆయన విఠల్ రుక్మిణీ విజయ వృద్ధ అనాథాశ్రమం స్థాపించి నిర్వహిస్తుండటం, విజయ ట్యుటోరియల్స్ ద్వారా వేలాది మందికి విద్యాబుద్ధులు నేర్పించి విద్యావేత్తగా పేరు సంపాధించుకున్నారని కొనియాడారు. ఆయన భౌతికంగా లేకపోయినా ఆయన ఆశయాలు నిరంతరాయంగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాంలో వారి వెంట వైఎస్సార్‌సీపీ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**పద్మశాలి సంఘం నాయకుడికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ:**

పట్టణానికి చెందిన ఆదివారం మృతి చెందిన పద్మశాలి సంఘం పెద్దలు, భక్త మార్కండేయస్వామి ఆలయ కమిటీ ఛైర్మెన్ పెనుగొండ్ల వెంకటేశ్వర్లు భౌతిక కాయాన్ని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఆనంద్‌ది పరువు హత్య కాదు.. ఆత్మహత్యే

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 30, ప్రభాతవార్త**



డీఎస్పీ రవిబాబు

బ్రహ్మసముద్రం మండలం యనకల్లుకు చెందిన ఆనంద్ ది పరువు హత్య కాదని, ఆత్మహత్యేనని కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు అన్నారు. కళ్యాణదుర్గంలో ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ఆనంద్ కు వ్యవసాయం చేయడానికి ఇష్టం లేక ఉద్యోగ అన్వేషణ కోసం బెంగళూరుకు వెళ్లాడని ఉద్యోగం రాకపోవడంతో మనస్థాపానికి చెంది రాయదుర్గం పెట్రోల్ బంక్ వెనుకాల ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడు తండ్రి వెంకటేష్ ఫిర్యాదులో పేర్కొన్నట్లు డీఎస్పీ రవిబాబు తెలిపారు. రాజకీయ పార్టీ నాయకులు ఆనంద్ పరువు హత్యని ఆరోపించడం మంచిది కాదన్నారు. పంచనామాలో ఆత్మహత్య అని తెలిసిందన్నారు. పూర్వపరాలు తెలియకుండా, సాక్ష్యాలు లేకుండా పరువు హత్య అనడం సరైంది కాదన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని తెలియజేశారు.

## ధ్యానంతో మానసిక ఒత్తిడి దూరం



కార్యక్రమంలో మాట్లాడుతున్న పిరమిడ్ మాస్టర్ ఫక్రుద్దీన్

**కంబదూరు, నవంబర్ 30, ప్రభాతవార్త**

ధ్యానంతో మానసిక ఒత్తిడిని దూరం అవుతుందని పిరమిడ్ మాస్టర్ ఫక్రుద్దీన్ పేర్కొన్నారు. కంబదూరు మండలం ఓబుగానిపల్లిలో ఇరవై రోజులకు పైగా నిర్వహించిన ధ్యాన శిబిర కార్యక్రమం తుంకూరు ఆదివారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తుంకూరు పిరమిడ్ మాస్టర్ త్రివేణి మాట్లాడుతూ మనిషి ధ్యానం చేయడం వల్ల శరీరంతో పాటు, ఆత్మను శుద్ధి చేసుకోవచ్చని తెలిపారు. శ్వాస పద్ధతులు , పిరమిడ్ మాస్టర్ పిత్రజీ బోధనలపై ఏకాగ్రత సాధన వంటి అంశాలపై వివరించారు.ఉదయాన్నే ప్రతి ఒక్కరూ ధ్యానం చేయడాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట పిరమిడ్ ధ్యాని ఉష, తిమ్మాపురం రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు శాంతమ్మ, కళ్యాణదుర్గం సత్యనారాయణ, ఓబుగానిపల్లి రామకృష్ణప్ప, ప్రజలు పాల్గొన్నారు.

08ATP30_08ATP30.qxd 30-11-2025 PM 11:43 Page 1



## ఎన్‌ఎంఎంఎస్ మాదిరి పరీక్షకు విశేష స్పందన



ఎన్‌ఎంఎంఎస్ మాదిరి పరీక్ష రాస్తున్న దృశ్యం

**ఉరవకొండ, నవంబరు 30 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిస్వార్థ ఫౌండేషన్, స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిరి పరీక్షకు మంచి స్పందన కనిపించింది. ఉరవకొండతోపాటు చుట్టుప్రక్కల గ్రామాల నుండి 100 మంది వరకు విద్యార్థులు హాజరై పరీక్ష రాశారు. ఈ సందర్భంగా నిస్వార్థ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్ మాట్లాడుతూ విద్యార్థులకు పోటీ పరీక్షలపట్ల భయం పోగొట్టి, పోటీ తత్వాన్ని పెంచడానికి, చదివిన విషయాలు ఎంతవరకు అవగాహన చేసుకున్నారో తెలుసుకోవడానికి ఎన్ఎంఎంఎస్ మాదిరి పరీక్షను నిర్వహించడం జరిగిందన్నారు. పరీక్షలో ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానంలో నిలిచిన వజ్రకరూరు ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన అలియా సభకు 2,000 రూపాయలు, ద్వితీయ సా ్థనంలో నిలిచిన షేక్షానుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కౌశిక్‌కు 1,500 రూపాయలు, తృతీయ బహుమతిగా అదే పాఠశాలకు చెందిన పవిత్రకు 500 రూపాయలను పట్టణానికి చెందిన అంజని సీడ్స్ అధినేత విక్రమ్ అందజేశారు. ఈ కార ్యక్రమంలో ఎస్.కె.ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, నిస్వార్థ ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్, శ్రీనివాస్, చంద్రమోహన్, చంద్రశేఖర్, మౌనిక, మణి, నటరాజ్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పూర్వ విద్యార్థులు కలిసిన దృశ్యం

**గుత్తి, నవంబర్ 30 ప్రభాతవార్త**

దాదాపుగా 44 సంవత్సరాల తరువాత ఒకే వేదికపై 10వ తరగతికి చెందిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. స్థానిక ఎంఎస్ హైస్కూల్‌లో 1980-1981 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఒకే చోట కలుసుకున్నారు. పాత జ్ఞాపకాలు ఒకరికొకరు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కుటుంబాల గురించి పరస్పరం చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీధర్ బాచి, దేశాయి నాగరాజ్, సతీష్‌రెడ్డి, శివశంకర్, రవి పాల్గొన్నారు.

## 18 మంది పేకాటరాయుళ్లు అరెస్ట్

**- రూ.42 వేలు స్వాధీనం -ఆటోతో పాటు 11 బైకులు స్వాధీనం**

**గుత్తి, నవంబర్ 30 ప్రభాతవార్త**

మండలంలోని పూలకుంట గ్రామ శివారు ప్రాంతంలో పేకాట స్థావరంపై ఆదివారం అర్బన్ సిఐ రామారావు ఆధ్వర్యంలో ఎస్ఐ సురేష్‌బాబు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా మొలకలపెంట గ్రామానికి చెందిన వీరాంజనేయులు ఆధ్వర్యంలో పేకాట స్థావరాన్ని నిర్వహిస్తుండగా పామిడి మండలం నెమల్లపల్లి, తుగ్గలి మండలం ఎర్రగుడి గ్రామాలకు చెందిన 18 మంది పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 42,230 రూపాయల నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకోవడంతో పాటు ఒక ఆటో, 11 ద్విచక్రవాహనాలను సీజ్ చేసినట్లు అర్బన్ సిఐ రామారావు తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల గురించి తమకు సమాచార ఇవ్వాలని ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సిఐ తెలిపారు.

## రొద్దంలో ప్రజా దర్బార్

**- హాజరుకానున్న మంత్రి సవిత.**

**రొద్దం. నవంబర్ 30 ప్రభాత వార్త**

మండల కేంద్రంలో సోమవారం స్త్రీ శక్తి భవనంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పాల్గొని పలు సమస్యలపై ఫిర్యాదులను స్వీకరిస్తుందని మండల కన్వీనర్ నరహరి ఒక ప్రకటనలో తెలియజేశాడు సందర్భంగా సాని పల్లి గ్రామంలో ఉదయం 9 గంటలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొని అనంతరం రొద్దం గ్రామంలో జరిగే ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో మంత్రి పాల్గొంటుందని ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని గ్రామస్తులు ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేయడం జరిగింది

## ఆదిగానిపల్లిలో కనకదాస్ జయంతి వేడుకలు



కనకదాసు వేడుకలు నిర్వహిస్తున్న కురుబలు

**కనేకల్లు నవంబర్ 30 ప్రభాతవార్త**

కనేకల్ మండల పరిధిలోని అదిగానీపల్లి గ్రామంలో శ్రీ భక్త కనకదాసు జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయనే గంగ పూజా కలిసి పూజ నిర్వహించారు. సాయంత్రం గ్రామ పుర వీధులో కనకదాస్ చిత్ర పటాన్ని ఊరేగించారు .ఈ కార్యక్రమంలో కురుబ సంఘం నాయకులు గోపాల గురుస్వామి ఎల్లప్ప మణి విరూపాక్ష ఆంజనేయ పూజారి హనుమంతప్ప నాగేష్ వంశీ కల్యాణ్ వన్నారెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## విద్యార్థులలో భయాన్ని పోగొట్టేందుకే ఈ ఎన్‌ఎంఎంఎస్ మాదిరి పరీక్ష



ఎన్‌ఎంఎంఎస్ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

**ధర్మవరంటౌన్, నవంబరు 30 ప్రభాతవార్త**

విద్యార్థులలో భయాన్ని పోగొట్టేందుకే ఎన్ఎంఎంఎస్ మాదిరి పరీక్షను నిర్వహించినట్టు పాఠశాలల హెచ్ఎంలు తెలిపారు. పట్టణంలోని బీఎస్ఆర్ బాలికల ఉన్నతపాఠశాలలో ఎన్ఎంఎంఎస్ మాదిరి పరీక్షను ఆదివారం స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ఆద్వర్యంలో రెడ్డివిటల్ జయచంద్రారెడ్డి సహకారంతో నిర్వహించారు. ఈ పరీక్షలో 250 మంది విద్యార్థులు పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు ఉమాపతి, రాం ప్రసాద్, మేరివరకుమారి, బిల్లే బాస్కరయ్య, రాజేశ్వరరావు, ఉమామహేశ్వర రావు, శ్రీనివాసులు, ఉపాధ్యా యులు నారాయణస్వామి, విశ్వనాథ్, మురళీకృష్ణ,, రామకృష్ణనాయక్ పాల్గొన్నారు.


"దిత్వా " తుఫాను ప్రభావంతో

## "కంది"పోతున్న రైతన్న...!

**- పూత దశలోనే నేలరాలుతున్న కంది పంట**

**- ఏడాది 11 వేల హెక్టార్లలో కంది సాగు చేసిన రైతులు**

**- డివిజన్ వ్యవసాయ సంచాలకులు లక్ష్మానాయక్**





**ధర్మవరం రూరల్ నవంబర్ 30 ప్రభాతవార్త**



లక్ష్మానాయక్

ప్రతి ఏటా వర్షాధారం కింద వేరుసెనగ పంటను సాగు చేసి అతివృష్టి అనావృష్టి ప్రభావంతో చేతికందల్సిన పంట చేజారిపోతుంది. ఈ నేపథ్యంలో అంతర పంటల సాగు వైపు అన్నదాతలు మొగ్గు చూపుతున్నారు. దీంతో కంది పంటను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అధిక మంది రైతులు సాగు చేపట్టారు. "దిత్వా " తుఫాను ప్రభావం వల్ల మబ్బుల మేఘాలతో వాతావరణంలో పెనుమార్పులు సంభవించడంతో పూత దశలో ఉన్న కంది సాగు కర్షకులు ఆందోళన చెందుతున్నారు. కాయ పడాల్సి న దశలో కమ్ముకుస్తున్న మేఘాల వల్ల పూత రాలుతుందని భయాందోళన చెందుతున్నారు. ధర్మవరం వ్యవసాయ డివిజన్ పరిధిలో ధర్మవరం బత్తలపల్లి తాడిమర్రి కనగానపల్లి రామగిరి చెన్నె కొత్తపల్లి మండలాల్లో వ్యవసాయ అధికారులు లెక్క ప్రకారం 11,150 హెక్టార్లలో ఈ ఖరీఫ్ సీజన్ నందు సాగు చేశారు. .. డివిజన్ వ్యవసాయ ఉపసంచాలకులు లక్ష్మానాయకు మాట్లాడుతూ... ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు కంది పంటను సంరక్షించుకోవాల్సి న బాధ్యత ఎంతైనా ఉందన్నారు. లీటర్ నీటికి పొటాషియం నైట్రేట్ అయిదు గ్రాములు, 999, భావిష్టాన్ లీటర్ నీటికి రెండు గ్రాములు లను కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. అదేవిధంగా కంది పంటలో వర్షపు నీరు నిలువ లేకుండా కాలువలు తీసి బయటకు నీరు పారేలా చర్యలు చేపట్టాలి. స్థానికంగా ఉన్న ఏవో, ఎంపీఈవోలు రైతులుకి అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు.

ధర్మవరం వ్యవసాయ డివిజన్లో సాగుచేసిన కందిపంటి వివరాలు

ధర్మవరం 25 26,(హెక్టార్లలో), బత్తలపల్లి 2025 (హెక్టార్లలో), తాడిమర్రి 1280 (హెక్టార్లలో), కనగానపల్లి 1952 (హెక్టార్లలో), రామగిరి 3040 (హెక్టార్లలో), చెన్నేకొత్తపల్లి 335(హెక్టార్లలో)లో కంది పంటను సాగు చేశారు.

## విద్యావేత్త డి.ఎర్రిస్వామి కన్నుమూత

**-దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస**

**-నేడు ఉరవకొండలో జరుగనున్న అంత్యక్రియలు**

**ఉరవకొండ, నవంబరు 30 ప్రభాతవార్త**



డి.ఎర్రిస్వామి (ఫైల్‌ఫోటో)

ఉరవకొండ పట్టణానికి చెందిన విద్యావేత్త, విజయ ట్యుటోరియల్స్ అధినేత, స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ మాజీ సభ్యులు, విఠల్ రుక్మిణీ విజయ వృద్ధ అనాథాశ్రమం వ్యవస్థాపకులు, సామాజికవేత్త డి.ఎర్రిస్వామి (80) ఆదివారం కన్నుమూశారు. గత కొంత కాలంగా భయంకరమైన దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న ఆయన ఉదయం తన స్వగృహంలో తీవ్ర అస్వస్థతకు గురై అపస్మారక స్థితికి చేరుకోగా కుటుంబ సభ్యులు ఆయన్ను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా పరీక్షించిన వైద్యులు ఆయన అప్పటికే మరణించారని నిర్ధారించారు. ఆయన అంత్యక్రియలు సోమవారం ఉదయం జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. డి.ఎర్రిస్వామి విజయ ట్యుటోరియల్స్‌ను స్థాపించి నాలుగు దశాబ్దాలపాటు ఎందరినో విద్యావంతులనుచేసి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేశారు. వృద్ధ అనాథలకు సేవ చేయాలన్న తలంపుతో ఉరవకొండలో విఠల్ రుక్మిణీ విజయ వృద్ధ అనాథాశ్రమాన్ని స్థాపించి ఎందరో వృద్ధ అనాథలకు పెద్ద దిక్కయ్యారు. అదేక్రమంలో ఆశ్రమం ఆవరణంలోనే విఠల్ భగవాన్, రుక్మిణీ అమ్మవార్ల ఆలయాలను నిర్మించి అందరికీ ఆధ్యాత్మికతను పంచారు. సామాజిక వేత్తగా, రాజకీయ విమర్శకులుగా ఎక్కడైనా ఉన్నది ఉన్నట్టు నిక్కచ్చిగా మాట్లాడే స్వభాగం కల్గిన ఆయన ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానానికి కూడా పోటీ చేశారు. డి.ఎర్రిస్వామి స్థాపించిన విజయ ట్యుటోరియల్స్‌లో చదువుకున్న వందలు, వేలాది మంది ఆయన శిష్యులు నేడు ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో రాణిస్తున్నారు. డి.ఎర్రిస్వామి మరణవార్త తెలియగానే ఆయన శిష్యులు, ప్రజలు పెద్దఎత్తున భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్నారు.

## శుభకార్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ



వధూవరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

**అమరాపురం నవంబర్ 30 ప్రభాతవార్త**

మండల పరిధిలోని హు దుగురు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు రాజన్న కుమార్తె వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తిలు పాల్గొని వధూవరులనుఆశీర్వదించారు. అదేవిధంగా టిడిపి నాయకుడు మీసేవ నిరంజన్ ఇంట్లో జరిగిన శ్రీ సత్యనారాయణ స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కృష్ణమూర్తి, సింగల్ విండోఅధ్యక్షుడు గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, శివ రుద్రప్ప, జయ కుమార్, మద్దనకుంట రఘు, మాజీ సర్పంచ్ ప్రకాష్, మాజీ డీలర్ శ్రీనివాస్, పంచాయతీ కన్వీనర్ ఆనంద్, వివేక్, జనసేన నాయకుడు సింగల్ విండో డైరెక్టర్ డాక్టర్ ధనుంజయ, శివకుమార్, గిరీష్, ఎస్సీ సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు చెన్నప్ప, దాదా పీర్, సేకునప్ప ,మంజు, రవికుమార్ తదితరనాయకులు పాల్గొన్నారు

## నిశ్చితార్థం వేడుకలకు హాజరైన వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి కిష్టప్ప

**రాయదుర్గం రూరల్ నవంబర్ 30 ప్రభాతవార్త**

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప నిశ్చితార్థం వేడుకల్లో పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఆదివారం రాయదుర్గం మండలం 74 ఉడేగోళం సమీపంలోని శ్రీ మద్దానేశ్వరస్వామి కళ్యాణ మండపంలో జరిగిన నిశ్చితార్థ కార్యక్రమం కు ఆయన వాల్మీకి సంక్షేమ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య మిత్రులతో కలిసి పాల్గొన్నారు. 74 ఉడేగోళం గ్రామానికి చెందిన వ్యాపారి ప్రకాష్ దంపతుల ఆహ్వానం మేరకు నిశ్చితార్థం వేడుకలకు హాజరై కాబోయే వధూవరులు మంగళ, యశ్వంత్ లను దీవించి ఆశీస్సులు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మిత్రులు పైగిరి హమాలీ యూనియన్ అధ్యక్షులు కురుబ గురుమాల్ శ్రీనివాసులు, విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్, గోల్డ్ స్మిత్ వ్యాపారి విజ్జి పాల్గొన్నారు.

## మండలానికి 600 క్వింటాళ్ల రాయితీ వేరుశెనగ కేటాయింపు

**-మండల వ్యవసాయాధికారి బి.రామకృష్ణుడు**

**ఉరవకొండ, నవంబరు 30 ప్రభాతవార్త**



బి.రామకృష్ణుడు

రబీ పంట కాలంలో రైతులు సాగు చేసుకోవడానికిగాను ప్రభుత్వం ఉరవకొండ మండలానికి 600 క్వింటాళ్ల రాయితీ వేరుశెనగ విత్తనకాయలు కేటాయించడం జరిగిందని మండల వ్యవసాయాధికారి బి.రామకృష్ణుడు ఆదివారం తెలిపారు. విత్తనకాయలు కావలసిన రైతులు రైతు సేవా కేంద్రాల్లో సం ప్రదించి సిబ్బందివద్ద వేలిముద్రలు నమోదు చేసుకొని డబ్బులు చెల్లిస్తే వారికి వెంటనే వేరుశెనగకాయలను అందించడం జరుగుతుందన్నారు. కే6 రకం వేరుశెనగకాయలు క్వింటాల్ పూర్తీ ధర 9,200 రూపాయలుకాగా రాయితీ 40శాతం 3,680 రూపాయలు పోనూ రైతు 5,520 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అర్ధ ఎకరం భూమి కల్గిన రైతులకు ఒక బ్యాగు (30 కేజీలు), అర్ధ ఎకరం నుండి ఒక ఎకరం భూమి కల్గిన రైతులకు రెండు బ్యాగులు, ఎకరంపైన ఎంత భూమి ఉన్నా 3 బ్యాగులు విత్తనకాయలు అందించడం జరుగుతుందని ఏవో బి.రామకృష్ణుడు వివరించారు.

## వైకాపాజిల్లా ఎస్సీ సెల్ కమిటీ సభ్యులకు సన్మానం



సన్మానం చేస్తున్న దృశ్యం

**అమరాపురం నవంబర్ 30 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పేలుబండ గ్రామం నందు జిల్లా ఎస్సీ సెల్‌కమిటీలో నూతనంగా ఎంపికైన వైకాపా ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ఏ నారాయణకు, వైకాపా ఎస్సీ సెల్ ఎజిక్యూటివ్ మెంబర్ బసవరాజుకు, వైకాపా జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు బీడీ నరసింహారాజుకు సమన్వయకర్త ఈర లక్కప్ప, వైకాపా రాష్ట్ర బీసీ విభాగపు ఉపాధ్యక్షులు హలుకూరు కాంతరాజు, రాష్ట్ర వైకాపాసంయుక్త కార్యదర్శి వాగేష్, మండల వైకాపా కన్వీనర్ 3 లోక్నాథ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఉప్పర్లపల్లి శివన్న , ఎంపీపీ ఈరన్న, తదితరుల సమక్షంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా వైకాపాపేలుబండ యువ నాయకులు మల్లి కార్జున, విశ్వనాథ్, సర్పంచ్ చిత్తన్న, మాజీ సర్పంచ్ ప్రసాద్ ల సమక్షంలో శాలువాపూలమాలలు వేసి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కోటి సంతకాల సేకరణ ద్వారా కూటమి ప్రభుత్వ కళ్ళు తెరిపిద్దాం

**వైఎస్ఆర్సిపి నాయకులు**



మాట్లాడుతున్న రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దృశ్యం



మాట్లాడుతున్న రాష్ట్ర బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు దృశ్యం

**అమరాపురం నవంబర్ 30 ప్రభాతవార్త**

రాష్ట్ర వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న మెడికల్ కళాశాలల ప్రవైటీకరణను తక్షణమే నిలిపివేయాలని కోరుతూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మండల పరిధిలోని పేలుబండ గ్రామంలో ఆదివారం వైకాపా మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి అమరాపురం సర్పంచ్ ఎం వాగేష్, రాష్ట్ర బీసీ విభాగపు ఉపాధ్యక్షులు యువ నాయకుడు హలుకూరు కాంతరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈరలక్కప్ప, హలుకూరు కాంతరాజ్, వాగేష్ లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుపేదలకు వైద్యను విద్య దూరం చేయాలనే ఉద్దేశంతో ప్రైవేటీకరణ చేసి నిరుపేదలకు అన్యాయం చేసినట్లు ఆరోపించారు. నిరు పేదలకు న్యాయం చేయాలని లక్ష్యంతోనే మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కోటి సంతకాల ద్వారా కూటమి ప్రభుత్వాన్ని కళ్ళు తెరిపించి ప్రైవేటీకరణను నిలుపుదల చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ త్రిలోక్నాథ్, వైకాపా ఎస్సీ సెల్ కార్యదర్శి ఏ నారాయణ, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పర్లపల్లి శివన్న, అమరాపురం ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, ఐటీ గొల్ల మారనపల్లి చిత్తన్న, సర్పంచ్ చిత్తన్న, మాజీ సర్పంచ్ పేలుబండ ప్రసాద్, పేలుబండ వైకాపా యువ నాయకులు వార్డు మెంబర్ మల్లికార్జున, వార్డ్ మెంబర్ విశ్వనాథ్ ఎంపీటీసీ ధనుంజయ, ఎంజారప్ప, నాయకులు శివరం మంజు నాథ్, ఎస్సీ సెల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పసవరాజ్, ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు బి డి నరసింహమూర్తి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్, సురేష్, రామచంద్రప్ప, ఆటో తిప్పయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయుడు కృష్ణమూర్తి, నంజుండ, పంచాయతీ కన్వీనర్ ఏసన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హలుకూరు కాంతరాజు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా వైకాపా పార్టీ శ్రేణుల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర గవర్నర్ కి సేకరించిన కోటి సంతకాల వివరాలను అందజేయడం జరుగుతుందని ఆయన వివరించారు. హలుకూరు కాంతరాజు ఆధ్వర్యంలో కోటి సంతకాలకార్యక్రమం బెంగళూరులోని రామయ్య ఎంక్లేవ్ లో ఉన్న దాసరహళ్ళి మాజీ ఎంఎల్ఏ మంజునాథ్ కార్యాలయం నాగసంద్ర మెట్రో దగ్గర 8వ మైల్ వద్ద ఆదివారం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేంపల్లి సతీష్ రెడ్డి , పార్టీ రాష్ట్ర అనుబంధ విభాగాల కో ఆర్డినేటర్ ,అడ్మిన్ హెడ్ గా ఉన్న ఆలూరు సాంబశివారెడ్డి , హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు మాజీ ఎంఎల్ఏ రెడ్డెప్ప గారి రమేష్ రెడ్డి, పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా వైకాపా పార్టీ అధ్యక్షులు ఉషాశ్రీ చరణ్, మడకశిర సమన్వయకర్త ఎస్ఎల్ ఈరలక్కప్పమరియు ముఖ్యనాయకులుహాజరవుతున్నారు. బెంగళూరులోని వైకాపా శ్రేణులు కోటి సంతకాల కార్యక్రమాన్ని ఆయన కోరారు

## నేడు బూదగవిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయనున్న మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, నవంబరు 30 ప్రభాతవార్త**

రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సోమవారం ఉరవకొండ మండల పరిధిలోని బూదగవి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు పౌరసంబంధాలశాఖ ఆదివారం ఒక ప్రకటనను విడుదల చేసింది. ఉదయం 10 గంటలకు మంత్రి పయ్యావుల కేశవ్ బూదగవి గ్రామం చేరుకుంటారు. అక్కడ పింఛన్ల పంపిణీ అనంతరం ఉరవకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజలు, పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉండనున్నారు.

## ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి



చలో పార్లమెంట్ కరపత్రాలను విడుదల చేస్తున్న యూటీఎఫ్ నాయకులు

**ధర్మవరంటౌన్, నవంబరు 30 ప్రభాతవార్త**

2010కంటే ముందే నియమితులైన ఇన్ సర్వీసులో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని యూటీఎఫ్ సత్యసాయిజిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి రామకృష్ణనాయక్ డిమాండ్ చేశారు. పట్టణం లోని యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశం లో వారు మాట్లాడారు...దేశంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరూ రెండేళ్లలోపు టెట్ పరీక్ష ఉత్తీర్ణత కావాలని, అలా కానీ పక్షంలో వారిని సర్వీసు నుండి తొలగిం చాలని విద్యాహక్కు చట్టంలోని క్లాజ్ 2(1) ప్రకారం సుప్రీంకోర్టు సెప్టెంబరు 1వతేదీ తీర్పును ఇవ్వడం జరిగిందన్నారు. ఈ తీర్పు వల్ల దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. టెట్ పరీక్షను విద్యాహక్కుచట్టం ప్రకారం 2011 నుండి తప్పని సరిచేశారని, అప్పటినుండి టీచర్ వృత్తిని పొందడానికి అభ్యర్థులు టెట్ పరీక్షల్లో క్వాలిఫై అయిన ఉపాధ్యాయులుగా నియమితులవుతున్నారన్నారు. అయితే 2011 కంటే ముందు నియమితులై 30ఏళ్లగా పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కూడా వర్తింపచేసేలా తీర్పు రావడ వారం దరిసీ మానసిక ఒత్తిళ్లకు గురిచేయడం జరుగుతుందన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర సం ఘం ఇచ్చిన పిలుపులో భాగంగా 2010కంటే ముందే నియమితులైన పాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాసనలి కోరుతూ యూటీఎఫ్ పక్షా న రాష్ట్ర కేంద్రప్రభుత్వాలకు ప్రాతినిధ్యం చేయడంజరిగిందన్నారు. విద్యాహక్కుచట్టంలో మార్పుకు యూటీఎఫ్ పోరాట మార్గం ప్రభుత్వాలకు కార్యాచరణను ప్రకటించిందన్నారు. డిసెంబరు 9,10తేదీల్లో డివిజన్ కేంద్రాలలో నిరసన ర్యాలీలు, డిసెంబరు 18న అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్దధర్నాలు, జనవరి 4న భీమవరంలో వేలాదిమంది ఉపాధ్యాయులతో బారీ ర్యాలీ, జనవరి 29న చలో పార్లమెంటు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో యూటీఎఫ్ నాయకులు ఆంజనేయులు, అమర్ నారాయణరెడ్డి, సకల చంద్రశేఖర్, సురేశ్, సాయిగణేశ్, వెంకటకిశోర్, అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు జీవన్ జ్యోతిపాఠశాల విద్యార్థినిల ఎంపిక



విద్యార్థినిలను అబినందిస్తున్న జీవన్ జ్యోత పాఠశాల హెడ్ మిసెస్

**ధర్మవరంటౌన్, నవంబరు 30 ప్రభాతవార్త**

రాష్ట్రస్థాయి హ్యాండ్బాల్ పోటీలకు జీవన్ జ్యోతి పాఠశాల విద్యార్థినిలు ఎంపికైనట్టు ఆ పాఠశాల హెడ్మిస్ సిస్టర్ సుజాత తెలిపారు. కదిరిలోని టీఎస్ఎన్ ప్రభుత్వడిగ్రీ కళాశాలలో ఈనెల 8న నిర్వహించిన సబ్ జూనియర్ బాలికల హ్యాండ్బాల్ జిల్లా స్థాయి పోటీలలో పాఠశాలకు చెందిన జ్ఞాపిక, రేతు, ప్రియదీప్తిలు ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. వీరు డిసెంబరు 12 తేదీలలో పల్నాడు జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో సత్యసాయిజిల్లా జట్టు తరపున పాల్గొంటారని ఆమె తెలిపారు. ఎంపికైన విద్యార్థినిలను పాఠశాల హెడ్ మిస్ సిస్టర్ తో పాటు కరస్పాండెంట్ సిస్టర్ రిన్సీ, ఉపాధ్యాయులు అభినందించారు.

## శస్త్రచికిత్సలకు 33 మంది ఎంపిక

**ధర్మవరంటౌన్, నవంబరు 30 ప్రభాతవార్త**



కంటిపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరంలో 33 మ దిని శస్త్రచికిత్స లకు ఎంపిక చేసినట్టు లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రమేశ్ బాబు, నాగేంద్రలు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గోసే రామలక్ష్మమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారులు గోసేరాదాకృష్ణ, వారి కుటుంబసభ్యులు ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఈ శిబిరంలో 55 వంది కంటిచూపు మందగించిన రోగులకు కంటిపరీక్షలు నిర్వహించగా అందులో 33 మందిని శస్త్రచికిత్స లకు ఎం పికచేశామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాదికారి వెంకటేశ్ కుమార్ జోనల్ చైర్మన్ వేణుగోపాలాచార్యులు, క్లబ్ ప్రతినిధులు మోహన్ రావు, పల్లెంవేణుగో పాల్, వెంకటస్వామి, పార్థసారది పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



కంటి వైద్య పరీక్షలు చేస్తున్న కంటి వైద్య నిపుణులు డాక్టర్ మధు

**ధర్మవరంటౌన్ నవంబరు 30 ప్రభాతవార్త**

నేత్రాలయ ఐ క్లినిక్ ఆప్టికల్స్ లో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ మధు నున్నా కంటిచూపు తగ్గిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రతి ఆదివారం కంటిచూపు తగ్గిన వారికి ఉచితంగా కంటిపరీక్షలు చేయనున్నట్లు వైద్యులు తెలిపారు. కంటి శుక్లాలు ఉన్న వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించనున్నామని తెలిపారు. పేదలు, కంటి వైద్యం చేయించుకోలేని వారికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి వారికి సహకారం అందిస్తున్నామని వైద్యులు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో నేత్రాలయ ఐ క్లినిక్ ఆప్టికల్స్ నిర్వాహకులు శ్రీకాంత్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణీ మహిళకు రక్తదానం చేసిన రామప్పనాయక్

**ఉరవకొండ, నవంబరు 30 ప్రభాతవార్త**

మండల పరిధిలోని రాకెట్ల గ్రామానికి చెందిన గర్భిణీ మహిళ తిప్పమ్మబాయికు జై భీమ్‌రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆర్.రామప్పనాయక్ ఆదివారం తన 'బి పాజిటివ్' రక్తాన్ని దానం చేశారు. తిప్పమ్మబాయి అనంతపురం సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆమెకు అత్యవసరంగా బి పాజిటివ్ రక్తాన్ని ఎక్కించాల్సి ఉండటంతో గ్రామస్థుల ద్వారా విషయం తెలుసుకున్న ఆర్.రామప్ప నాయక్ వెంటనే ఆసుపత్రికి చేరుకొని రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. దీంతో అతనికి గర్భిణీ మహిళ భర్త గోలునాయక్, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



రక్తదానం చేస్తున్న రామప్పనాయక్

